ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.02.2025 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం తన వారసత్వ సంపదను చూసి గర్విస్తోందని , కొత్త శక్తితో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. ప్రయాగరాజ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక , సాంస్కృతిక సమ్మేళనం మహాకుంభ మేళా 2025 నిన్నటితో ముగిసింది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుజరాత్ లో ఈరోజు ఐక్యతా విగ్రహాన్ని సందర్శించి ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు నివాళులర్పించారు.
4. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని సవాళ్లను అదిగమిస్తూ భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**PM-MAHAKUMBH**

భారతదేశం తన వారసత్వ సంపదను చూసి గర్విస్తోందని , కొత్త శక్తితో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు . మోడీ తన ఆలోచనలను ఒక బ్లాగ్‌లో వ్రాసి ఈరోజు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇది దేశ కొత్త భవిష్యత్తును లిఖించే పరివర్తన యుగానికి నాంది అన్నారు. మహాకుంభ మేళా లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఒక రికార్డు మాత్రమే కాదు , భారతీయ సంస్కృతి , వారసత్వాన్ని బలంగా చాటడానికి పునాది వేశారని అన్నారు . 45 రోజుల మహాకుంభ మేళా విజయవంతంగా పూర్తయినందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రజల కృషికి, సంకల్పానికి కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

## MAHAKUMBH – FINAL

ప్రయాగరాజ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం మహాకుంభ మేళా 2025 నిన్నటితో ముగిసింది. గంగా , యమునా, సరస్వతి నదుల సంగమ క్షేత్రమైన త్రివేణి సంగమంలోని వివిధ ఘాట్లలో కోట్లాది మంది భక్తులు , యాత్రికులు పవిత్ర స్నానాలు ఆచరించారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక కుంభమేళాలో ఇప్పటి వరకు 66 కోట్ల 30 లక్షల మంది కి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు ముఖ్యమంత్రులతో పాటు పలువురు కేంద్ర మంత్రులు , ప్రముఖులు పవిత్ర స్నానమాచరించారు. 144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సంభవించే అరుదైన ఖగోళ కూటమి సందర్భంగా ఈ సంవత్సరం మహా కుంభమేళాను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భక్తులు , సాధువులకు శుభాకాంక్షలు తెలిపారు. సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి యావత్ ప్రపంచానికి జాతీయత పట్ల ఐక్యత , అంకితభావ సందేశాన్ని భక్తులు అందించారని అన్నారు.

**సౌండ్ బైట్ ... యోగి ఆదిత్యనాథ్**

## NSD

### VAISHNAW - PRAYAGRAJ JUNCTION

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ మేళా కోసం 16 వేల రైళ్లకు పైగా నడిపినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌లో ఈరోజు మీడియా తో మాట్లాడుతూ వైష్ణవ్... సుమారు 4 కోట్ల 50 లక్షల మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా ప్రయాగ్‌రాజ్ ప్రాంతానికి రాకపోకలు సాగించారని చెప్పారు. రైల్వే శాఖ గత రెండున్నరేళ్లుగా దీనికోసం కృషి చేసి సుమారు 5 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టిందని, ఈ మేళా కోసం 21కి పైగా ఫ్లై ఓవర్లు , అండర్‌పాస్‌లు నిర్మించామని వైష్ణవ్ చెప్పారు.

**[SB - అశ్విని వైష్ణవ్]**

**NSD**

**HARDEEP SINGH PURI**

మన దేశంలో ఇథనాల్ ఉత్పత్తిని 20 శాతానికి పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. గౌహతిలో జరిగిన అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడుల సదస్సులో మాట్లాడుతూ మంత్రి... ఇథనాల్ ఉత్పత్తిలో ఇప్పటి వరకు 19.6 శాతం సాధించామని అన్నారు.

**NSD**

**PRESIDENT-GUJARAT VISIT**

గుజరాత్‌లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఐక్యతా విగ్రహాన్ని సందర్శించి ఉక్కు మనిషి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రపతి జంగిల్ సఫారీకి వెళ్లి ఏక్తా నగర్‌లోని విభిన్న వన్యప్రాణులను చూశారు. ముర్ము ఏక్తా నగర్‌లోని ఏక్తా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించి , ట్రైనీలతో సంభాషిస్తారు. ఆ తర్వాత, రాష్ట్రపతి అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ 44వ స్నాతకోత్సవ వేడుకకు హాజరవుతారు . ఇందులో 430 మంది విద్యార్థులు వివిధ డిజైన్ విభాగాలలో డిగ్రీలు అందుకుంటారు.

**NSD**

**FM-CONCLAVE**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సవాళ్ల ను అధిగమిస్తూ భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి సీతారామన్ మాట్లాడుతూ ... ప్రస్తుత కాలంలో వాణిజ్యం, సాంకేతికత కీలక పాత్ర పోషిస్తు న్నాయని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలకు కూడా సాంకేతికత, నైపుణ్య ప్రతిభ అవసరమని సీతారామన్ అన్నారు. భారతదేశం తన వ్యూహాత్మక అవసరాలను ఎజెండాలో అగ్రస్థానంలో ఉంచుకోవాల్సి ఉంటుందని అన్నారు.

పెరుగుతున్న మధ్యతరగతి , పేద, ఔత్సాహిక వర్గాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అనేక మౌలిక సమస్యలు అధిగమించాల్సిన అవసరం ఉందని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

## UNHRC

ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి 58వ సదస్సు, ఏడవ సమావేశంలో, పాకిస్తాన్ అంతర్జాతీయ సహాయంపై ఆధారపడే దేశమని భారత్ విమర్శించింది. జెనీవాలోని ఐక్యరాజ్యసమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి క్షితిజ్ త్యాగి , పాకిస్తాన్ నాయకులు తమ సైనిక-ఉగ్రవాద స్థావరాల నుంచి బూటకపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. లద్దాక్ తో పాటు జమ్మూ కాశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని క్షితిజ్ త్యాగి పునరుద్ఘాటించారు.

**సౌండ్ బైట్ ... క్షితిజ్ త్యాగి**

## NSD

### MLC POLLING

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఉమ్మడి మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంతోపాటు , మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం , ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల టీచర్ నియోజక వర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మూడు స్థానాల్లో ఓటింగ్ కోసం 973 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 90 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3న చేపట్టనున్నారు.

(SHANKAR)

## MP-AMIT SHAH VISIT

మధ్యప్రదేశ్, సత్నా జిల్లా , చిత్రకూట్‌లో భారతరత్న నానాజీ దేశ్‌ముఖ్ 15వ వర్ధంతి

కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు హాజరుకానున్నారు. దీనదయాళ్ క్యాంపస్‌లో దీన్ దయాళ్ శోధ్ సంస్థాన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ కూడా పాల్గొంటారు. కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.

**NSD**

## ASSAM

అస్సాంలోని మోరిగావ్ జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున రిక్టర్ స్కేలుపై ఐదు పాయింట్ల తీవ్రతతో భూకంపం సంభవించింది. గౌహతితో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. తెల్లవారుజామున 2 గంటల 25 నిమిషాలకు భూమిలో 16 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని జాతీయ భూ భౌతిక పరిశోధనా కేంద్రం తెలిపింది.

## NSD

**SLBC - NAGARKURNOOL**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ( SLBC) టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతుంది. రెస్క్యూ బృందం జీరో పాయింట్ దగ్గరకు చేరుకుంది. జియాలజీ నిపుణుల సూచనలతో టన్నెల్ డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి 11 రెస్క్యూ టీమ్‌లు , 57 మంది రెస్క్యూ సభ్యులు నిరంతరం పనిచేస్తున్నారు.

(PTC)

**SB DP-I 27.02.2025**

## PM-MAHAKUMBH

Hailing the Mahakumbh as a Mahayagya of Unity, Prime Minister Narendra Modi today remarked that India is proud of its heritage and treading forward with a new energy. Mr Modi penned down his thoughts in a blog and shared on social media today. He said this is the dawn of an era of transformation that is set to write the country's new future. The Prime Minister said, the huge number of devotees participating in the Mahakumbh is not just a record but has laid a strong foundation for many

centuries to keep the Indian culture and heritage strong and rich. Expressing satisfaction over the successful completion of Mahakumbh, Mr Modi thanked people for their hard work, efforts and determination. He said that in Prayagraj, for the entire 45 days of this grand congregation of unity, the faith of 140 crore citizens came together at this one festival at the same time which is truly overwhelming. He said people from every section and region of society united in this Mahakumbh.

**<><>ANUPAM/1139 hrs**

**MAHAKUMBH FINAL**

The Mahakumbh 2025 in Prayagraj successfully concluded last night with the final holy dip on the Mahashivratri. Over 66 crore 30 lakh devotees have taken the holy dip so far across the 45-day-long spiritual mega event. The Mahakumbh also witnessed many prominent personalities. These include President Droupadi Murmu, Prime Minister Narendra Modi, Bhutan King Jigme Khesar Namgyel Wangchuck, foreign delegates, Governors and Chief Ministers of various states as well as several union ministers, who took the holy dip in the Sangam. Our correspondent reports that over 1 crore 53 lakh devotees took the final holy dip yesterday on the auspicious occasion of Mahashivratri. An air show by the Indian Air Force at the Mahakumbh Mela area along with a shower of rose petals upon the ghats by the Uttar Pradesh government gave the devotees a memorable experience. Traffic arrangements were also strictly adhered to by the authorities monitoring the situation from the Integrated Command and Control Center. Uttar Pradesh Chief Minister Yogi Adityanath also greeted the devotees, saints and Kalpvasis on this occasion. He said the devotees have given the message of national unity and dedication towards nationalism to the whole world by taking the holy dip in the Sangam.

**SB:: KAMINI DP-I 27.02.2025**

**VAISHNAW - PRAYAGRAJ JUNCTION**

Railway Minister Ashwini Vaishnaw, today, said that more than 16,000 trains were operated for the Mahakumbh in Prayagraj. Addressing the media at the Prayagraj Junction, Mr Vaishnaw said around 4 crore 50 lakh passengers commuted in and out of Prayagraj through trains. He informed that the Railways had worked on this for the past two and a half years and invested around 5,000 crore rupees. He added that more than 21 flyovers and underpasses were constructed for Mahakumbh. Mr

Vaishnaw said that while planning this, the focus was on the smooth travel of passengers.

**[SB - ASHWINI VAISHNAW]**

Mr Vaishnaw noted that the successful organisation of the Mahakumbh was possible through the collaborative efforts of various bodies including GRP, Police, RPF, and Railways. He added that the Mahakumbh this year was a presentation of India's faith and unity.

**<><>ADARSH/1049 HRS**

**HARDEEP SINGH PURI**

Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri has said that India is considering increasing its ethanol blending target to more than 20 per cent. Speaking at the Advantage Assam 2.0 investment summit in Guwahati, he said that the country has already achieved a 19.6 per cent ethanol blending rate. Mr. Puri added that despite developmental challenges, all fossil fuel production companies in India are expected to achieve net-zero emissions by 2045.

**SB:: KAMINI DP-I 27.02.2025**

**PRESIDENT-GUJARAT VISIT (EARLY)**

President Droupadi Murmu who is on a four-day visit to Gujarat, visited the iconic statue of unity and offered floral tributes to the Iron Man Sardar Patel today. The President took a jungle safari and explored the diverse wildlife at Ekta Nagar. Ms Murmu is scheduled to visit the Ekta Skill Development Centre in Ekta Nagar and interact with the trainees. Later in the day, the President will attend the 44th convocation ceremony of the National Institute of Design in Ahmedabad, where 430 students will receive degrees in various design disciplines.

<><><>**Aparna Khunt/Ahmedabad/MAIL/1050 HRS**

**SB DP-I 27.02.2025**

**FM-CONCLAVE**

Finance Minister Nirmala Sitharaman has said that against all the challenges globally, India is moving ahead with growth. Addressing a media conclave in New Delhi today, Ms Sitharaman said, the global supply chain is where the concentration risks are posing challenges. She said these are very interesting but very challenging times. The Minister said the

Global order will not be determined by the developed nations. She said trade and technology will play a crucial role in the new world order and India will need to participate. Ms Sitharaman said, developed countries also need technology and talent. She said India will have to keep its strategic requirements at the top of the agenda. The Minister said, there are many fundamental issues to address, to meet the aspirations of the growing middle class, poor, and entrepreneurial class.

**<><>ANUPAM/1145 HRS**

**SB:: KAMINI DP-I 27.02.2025**

**MP-AMIT SHAH VISIT**

Union Home and Cooperation Minister Amit Shah will attend the event of the 15th Death anniversary of Bharat Ratna Nanaji Deshmukh in Chitrakoot of Satna district today. Organised by Deendayal Shodh Sansthan at Deendayal Campus, Madhya Pradesh Chief Minister Dr. Mohan Yadav will also be present in the programme. General Manager of Deendayal Shodh Sansthan Amitabh Vashisht informed that many prominent people including Sant Morari Bapu and Swami Achalanandacharya Maharaj will also participate in the tribute ceremony.

The district administration has made extensive security arrangements given the Union Home Minister's visit.

**<><><> Sanjeev Sharma, Bhopal, MAIL/1118 HRS**

**UNHRC**

At the seventh meeting of the 58th Session of the UN Human Rights Council, India has strongly criticized Pakistan, calling it a failed state reliant on international aid. Kshitij Tyagi, India's Permanent Mission to the UN in Geneva, accused Pakistan’s leaders of spreading falsehoods from their military-terrorist complex. He reaffirmed that Jammu and Kashmir, along with Ladakh, will always remain an integral part of India.

**[S/B-KSHITIJ TYAGI - UNHRC]**

**ASSAM EARTHQUAKE**

In Assam, an earthquake of magnitude five on the Richter scale jolted Morigaon district this morning. The tremors were felt in Guwahati and other parts of the state. According to the National Center for Seismology, NCS, the earthquake occurred at a depth of 16 kilometre at around 2:25 a.m.